

# దళిత సాధికారత

DBRC News Letter

DALIT BAHUJAN RESOURCE CENTRE

March - 2018 *For private circulation only* Volume - 1 Issue - 1


# దళిత బహుజన సాధికారితకై అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం

**26-1-2018, గుంటూరు**

రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమశాఖ మంత్రివర్యులు - నక్కా ఆనందబాబు

**దళిత బహుజన సాధికారతకు అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ద్వారా నిర్మాణాత్మకమైన కృషి జరగాలని రాష్ట్ర సాంఘిక గిరిజన సంక్షేమ శాఖామాత్యులు శ్రీ నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు. రిపబ్లిక్‌డే నాడు గుంటూరు నగరంలోని బ్రాడీపేటలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ నిర్మిస్తున్న డా॥ బి.ఆర్.అంబేద్కర్ విజ్ఞాన కేంద్ర నిర్మాణానికి ఆయన భూమిపూజ నిర్వహించారు.**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు సిద్ధాంతాలు, ఆశయాల వెలుగులో సమకాలీన, సామాజిక, సాంస్కృతిక రాజకీయ అంశాలపై విస్తృతమైన చర్చ జరగాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలాది కోట్ల రూపాయల నిధులు వెచ్చించి అమలుపరుస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలాలను అట్టడుగు వర్గాలకు చేరువయ్యే విధంగా దళిత బహుజన నాయకులు కార్యాచరణ రూపొందించుకోవాలని ఆయన కోరారు.

దళిత బహుజనుల జీవన స్థితిగతులు, వివిధ ప్రభుత్వ శాఖలు అమలుపరుస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధ్యయనాలు నిర్వహించి ప్రభుత్వానికి తగు సూచనలను అందజేసేందుకు ఈ కేంద్రం కృషి చేయాలని అన్నారు.

డి.బి.ఆర్.సి. కార్యదర్శి అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో దాతల, ప్రజల సహకారంతో రూ. 2.3 కోట్ల వ్యయంతో 4 అంతస్థుల రిసోర్స్ మరియు ట్రెనింగ్ సెంటర్ నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా దళిత, గిరిజనుల సాధికారత కోసం కృషిచేస్తున్న నాయకుల, కార్యకర్తల, స్వచ్ఛంద సంస్థలకు అవసరమైన సమాచారం, నైపుణ్యాలను అదజేసేందుకు కృషి చేస్తామని అన్నారు. గ్రామస్థాయి యువజన మరియు మహిళా నాయకులకు సామర్థ్యాల పెంపుదల, నాయకత్వ శిక్షణలు, నైపుణ్యాల అభివృద్ధి, వ్యక్తిత్వ వికాసం తదితర అంశాలపై శిక్షణలు అందజేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్.సి. ఉద్యోగుల సంక్షేమసంఘం రాష్ట్ర నాయకులు మేడిద బాబూరావు, మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఉద్యోగ సంఘం నాయకులు డా॥ చుక్కా నాగభూషణం, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె. కృష్ణమోహన్, ఎ.ఇ.ఎల్.సి. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు డా॥ శారదాదేవి, డా॥ పోలే ముత్యం, టీచర్స్ ఫెడరేషన్ నాయకులు ఎం. బాలకుమార్, డా॥ చంద్రశేఖర్, ఎలర్ట్ సిఇఒ వై.ఎల్. జయరాజ్ మరియు దళిత్ బడ్జెట్ వాచ్ వివిధ జిల్లాల ప్రతినిధులు జె. రమాదేవి (కృష్ణాజిల్లా), వి. జ్యోతి (కర్నూలు జిల్లా), మల్లెల చిన్నప్ప (గుంటూరు జిల్లా), దార్ల డ్యానీ, ఇస్సాక్ (ప్రకాశం జిల్లా), ఎస్. జ్యోతి, ఝాన్సీ (పశ్చిమ గోదావరి జిల్లా), జె రఘుపతి (హైదరాబాద్), చుక్కా అనిల్‌కుమార్, వెలిచర్ల దుర్గాప్రసాద్, జె.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా డా॥ బాబాసాహెబ్‌ల అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ■



అంబేద్కర్ విజ్ఞానకేంద్రం భూమిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు శ్రీ నక్కా ఆనందబాబు గారు

# బడ్జెట్‌లో వాటా దళిత బహుజనుల హక్కు

06-01-2018, గుంటూరు

- దళిత మానవ హక్కుల ప్రచారకర్త జాతీయ కన్వీనర్ - పాల్ దివాకర్

బడ్జెట్ వాటాను దళిత, గిరిజనుల హక్కుగా అమలు పర్చుకునేందుకు ఉద్యమించాలని మానవ హక్కుల ప్రచారోద్యమ జాతీయ ప్రధాన కార్యదర్శి యన్.పాల్ దివాకర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బ్రాడీపేటలోని మహిమా గార్డెన్స్‌లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్-దళిత బహుజనుల అభివృద్ధిపై జరిగిన రాష్ట్రస్థాయి రౌండ్‌టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ
గౌ॥ శ్రీ డొక్కా మాణిక్యవరప్రసాద్ గారు

ఉన్నత విద్యకోసం కేటాయించిన వేలాది కోట్ల రూపాయలు సరైన ప్రణాళికలు లేకపోవడం వలన ఖర్చు కాకుండా మురిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత గిరిజన నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలోకి వెళ్ళి ప్రజల ప్రాధాన్యతలకనుగుణంగా పథకాలు, కార్యక్రమాలు రూపొందించి వాటిని ప్రభుత్వం ముందు ఉంచాలని కోరారు.

యం.ఎల్.సి. డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ సబ్‌ప్లాన్ చట్టం స్ఫూర్తితో బడ్జెట్‌ను ఖర్చు చేస్తేనే దళిత గిరిజనుల అభివృ ద్ధి కోసం కేటాయించిన నిధులు సక్రమంగా ఖర్చు చేయకపోవడం చాలా విచారకరమని అన్నారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ సబ్‌ప్లాన్ చట్టం క్రింద కేటాయించిన నిధులు తగిన విధంగా ఖర్చుచేసే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గత 3 సంవత్సరాలుగా సబ్‌ప్లాన్ కింద కేటాయించి ఖర్చుపెట్టిన నిధుల వినియోగంపై చట్టప్రకారం సామాజిక తనిఖీ నిర్వహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రజా పర్యవేక్షణా కమిటి రాష్ట్ర కన్వీనర్ బోస్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారులు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బాలు, రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కన్వీనర్ భానుజ, డి.బి.యస్.యు. కార్యదర్శి చిట్టిబాబు, దళిత బడ్జెట్‌వాచ్ ప్రతినిధులు సింగవరపు జ్యోతి, దార్ల కోటేశ్వరరావు, జామి రమాదేవి, వేల్పుల జ్యోతి, మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్, వివిధ జిల్లా ప్రతినిధులు మేదర అజయ్ (పశ్చిమ గోదావరి), రాజేశ్వరరావు (ప్రకాశం), రాజగోపాల్ (అనంతపురం) తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 13 జిల్లాల నుండి వివిధ సంఘాలు, సంస్థల ప్రతినిధులు 250 మంది పాల్గొన్నారు. ■






ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక అమలుకై ఏర్పాటుచేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న
దళిత మానవహక్కుల ప్రచారకర్త జాతీయ కన్వీనర్ పాల్‌దివాకర్, హాజరైన వివిధ జిల్లాల ప్రతినిధులు


ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం. - డా॥ బి.ఆర్.అంబేద్కర్

# ప్రతిపాదనలు

**1. ఎస్సీ, ఎస్టీ డవలప్‌మెంట్ విజన్ డాక్యుమెంట్ :**

దళిత గిరిజనులు మరియు ఇతరుల మధ్య అభివృద్ధిలో ఉన్న అంతరాలను అధ్యయనం చేసి రాబోవు రెండు దశాబ్దాలలో దళిత, గిరిజనుల సాధికారత దిశగా విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించి అమలుచేయాలి.

**2. ఆంధ్రప్రదేశ్ యస్.సి. యస్.టి. సబ్‌ప్లాన్ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ యస్.సి., యస్.టి., ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టంగా మార్చాలి :**

కేంద్ర ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్ స్థానంలో తీసుకువచ్చిన నీతి ఆయోగ్ సిఫారుసులను అనుసరించి ప్రణాళిక, ప్రణాళికేతర బడ్జెట్‌లను కలిపివేయడం వలన గత ఆర్థిక సంవత్సరం 2016-17 వార్షిక బడ్జెట్ నుండి ఒకే బడ్జెట్ విధానం అమల్లోకి వచ్చింది. కావున రాష్ట్ర ప్రభుత్వం రాబోవు బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టక ముందే ఈ చట్టాన్ని సవరించి యస్.సి., యస్.టి. ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టంగా మార్చాలి.

**3. సబ్‌ప్లాన్ నిధులను దళిత, గిరిజనులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే పథకాలకు మాత్రమే ఖర్చు చేయాలి:**

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం యస్.సి. సబ్‌ప్లాన్ బడ్జెట్‌ను 40 శాఖల ద్వారా, యస్.టి., సబ్‌ప్లాన్ బడ్జెట్‌ను 44 శాఖల ద్వారా ఖర్చు చేస్తున్నది. వీటిలో చాలా శాఖలు దళిత గిరిజనులకు ప్రత్యక్షంగా ఎటువంటి లబ్ధి చేకూర్చడం లేదు. ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగే విధంగా ప్రత్యేక పథకాలను రూపొందించి అమలుచేసే శాఖలకే సబ్‌ప్లాన్ నిధులను కేటాయించాలి.

**4. సబ్‌ప్లాన్ నిధులను నేరుగా యస్.సి., యస్.టి., నోడల్ ఏజెన్సీలకే ఇవ్వాలి :**

కేటాయించిన మొత్తం బడ్జెట్‌ను నేరుగా నోడల్ ఏజెన్సీలకు అప్పగించి కార్యక్రమాల రూపకల్పన, నిధుల కేటాయింపు, పర్యవేక్షణ అధికారాలు ఇవ్వాలి. ఈ నిధులను జిల్లా యూనిట్‌గా పరిగణించి జిల్లా నోడలల ఏజెన్సీకి నిధులు కేటాయించి, ఆ తర్వాత జిల్లాలోని ఆయా ప్రభుత్వ శాఖల ప్రణాళికల ఆధారంగా జిల్లా నోడల్ ఏజెన్సీ నుండి మాత్రమే నిధుల కేటాయింపులు జరపాలి.

**5. సబ్‌ప్లాన్ చట్టానికి ఉన్న కాలపరిమితిని తొలగించాలి :**

దేశంలో ఏ చట్టానికి లేనివిధంగా సబ్‌ప్లాన్ చట్టానికి విధించిన 10 సం॥ల కాలపరిమితిని తొలగించాలి.

**6. ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఖర్చుకాకుండా మిగిలిపోయిన నిధులను మరుసటి సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్‌కు అదనంగా కలిపి ఖర్చు చేయాలి.**

**7. సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై సామాజిక తనిఖీ నిర్వహించాలి :**

చట్టం అమలులో వచ్చిన 2014-15, 2015-16, 2016-17 సం॥లో సబ్‌ప్లాన్ ద్వారా ఖర్చు పెట్టిన నిధుల వినియోగం, అభివృద్ధి చెందిన కుటుంబాలు, వ్యక్తుల, నివాస ప్రాంతాలపై సామాజిక తనిఖీ నిర్వహించాలి.

**8. సబ్‌ప్లాన్ అమలు కొరకు ప్రత్యేక యంత్రాంగాన్ని నియమించాలి :**

సబ్‌ప్లాన్ హామీ పథకానిక్న అమలు చేసేందుకు ఏర్పరచినట్లు, ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ (బడ్జెట్) అమలుకు ప్రత్యేక ప్రభుత్వ యంత్రాంగాన్ని నియమించాలి.

**9. సబ్‌ప్లాన్ ద్వారా అమలు చేస్తున్న పథకాల రూపకల్పనలో ఆయావర్గాల ప్రజలను భాగస్వాములుగా చేసి ప్రజల ప్రాధాన్యతలకు అనుగుణంగా పథకాల రూపకల్పన బడ్జెట్ కేటాయింపులు జరపాలి.**

**10. ప్రతి జిల్లాలో జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలి :**

చట్టంలోని సెక్షన్ 22(1) ప్రకారం సబ్‌ప్లాన్ బడ్జెట్ పర్యవేక్షణకు జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటుచేయాలి, వాటికి ఆయా జిల్లాల్లోని యం.ఎల్.ఎ., యం.పి.లు యమ్.యల్.సి.లలో ఒకరిని చైర్‌పర్సన్‌గా నియమించాలి. దళిత గిరిజన సంఘాలను స్వచ్ఛంద సంస్థలను కూడా భాగస్వాములను చేయాలి.

**11. రాష్ట్రస్థాయి పర్యవేక్షణ కమిటి :**

ఉపాధి హామీ పథకాన్ని పర్యవేక్షణ చేయుటకు గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన 'అప్నా' తరహా వ్యవస్థను ఏర్పాటుచేసి పౌర సంఘాలను, యన్.జి.ఒ.లను భాగస్వాములను చేయాలి. ■

# దళిత గిరిజనులు - కేంద్ర బడ్జెట్ 2018-19 - విశ్లేషణ

- 2019 సంవత్సరంలో జరుగనున్న సాధారణ ఎన్నికల ను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన కేంద్ర బడ్జెట్ 2018-19లో కూడా దళిత గిరిజనుల సంక్షేమాన్ని విస్మరించారు.
- సమానత్వ సాధనలో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగంలో హక్కుగా పొందుపరచిన విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాలకు కూడా బడ్జెట్ కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయి.
- ఎస్సీ, ఎస్టీల జనాభా దామాషా ప్రకారం ఆయా వర్గాల వారికి బడ్జెట్ కేటాయింపులు జరపాలని మార్గదర్శకాల ఉన్నా ఈ సంవత్సరం బడ్జెట్‌లో వాటి పట్ల పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించారు.
- 2018-19 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన మొత్తం బడ్జెట్ : రూ॥ 1014450.79 కోట్లు
  - ఎస్సీల జనాభా నిష్పత్తి 16:6 ప్రకారం కనీసం రూ॥ 168398.8 కోట్లు
  - ఎస్టీల జనాభా నిష్పత్తి 8:6 ప్రకారం కనీసం రూ॥ 87247.7 కోట్లు
  - కేటాయించవలసి ఉండగా ఎస్సీలకు 56618.5 కోట్లు అనగా కేవలం 5.58%
  - ఎస్టీలకు 39134.7 కోట్లు అనగా 3.86% మాత్రమే కేటాయించారు.
- మొత్తం ఎస్సీ, ఎస్టీలకు బడ్జెట్‌లో నిరాకరించబడిన నిధులు రూ॥ 159888.9 కోట్లు
- పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల గత సంవత్సరపు బకాయిలు ఎస్సీలు 8000 కోట్లు, ఎస్టీలకు 3000 కోట్లు అనగా మొత్తం 11000 కోట్ల రూపాయలు కేటాయింపుకు సంబంధించి ఈ బడ్జెట్‌లో ఎటువంటి ప్రస్తావనా చేయలేదు.
- పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు ఎంత నిధులు అవసరమైతే అంత కేటాయించి ఖర్చుపెట్టాలని మార్గదర్శకాలు చెప్తున్నప్పటికీ వాటి ప్రస్తావన ఈ బడ్జెట్‌లో లేకపోవడం వలన వేలాదిమంది ఎస్సీ ఎస్టీ విద్యార్థులు విద్యా సంస్థల నుండి బయటకు రావడమో, లేక వివిధ నిబంధనలపేరుతోటి కొంతమందికి స్కాలర్‌షిప్‌లు నిరాకరించడమో జరుగుతుంది.
- ఎస్సీల కోసం 279 పథకాలకు నిధులు కేటాయించగా వాటిలో 31 పథకాలకు మాత్రమే ఆయా వర్గాల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని రూపొందించినవి.
- ఎస్టీల కోసం 305 పథకాలకు నిధులు కేటాయించగా వాటిలో 52 పథకాలు మాత్రమే ఉపయోగకరమైనవి.
- గత ఆర్థిక సంవత్సరం ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి కేటాయించిన నిధులు : ఎస్సీ కాంపోనెంట్ నిధులు రూ॥ 20478.6 కోట్లు, ఎస్టీ కాంపోనెంట్ నిధులు : రూ॥ 71312 కోట్లు ఖర్చు కాకుండా మిగిలిపోయాయి. ■

# సబ్‌ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలి

**23-01-2018 • గుంటూరు**

**దళిత, ఆదివాసీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలని మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో వివిధ సంఘాల సమన్వయంతో జరిగిన దళిత గిరిజన బడ్జెట్ వాచ్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి జిల్లా కన్వీనర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షత వహించారు.**

ముఖ్య అతిథి మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ సబ్‌ప్లాన్ చట్టం అమలులో భాగంగా "అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి" పథకం ద్వారా దళిత, గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు విదేశాలలో 500 మందిని ఉన్నత చదువులు చదువుకొనుటకు ప్రతి సంవత్సరం పంపించేందుకు బడ్జెట్ ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో విదేశాలకు వెళ్ళలేకపోతున్నారని ఆయన తెలిపారు. సివిల్ సర్వీసెస్ సాధించాలని లక్ష్యంగాగల పేద ఎస్సీ, ఎస్టీలు ఈ పథకంపై అవగాహన లేక వినియోగించుకోలేక పోతున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మేడిద బాబూరావు మాట్లాడుతూ సబ్‌ప్లాన్ నిధులు 42 శాఖల్లో కేటాయింపులు జరుగుతున్నాయని ప్రధానంగా



ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్




గుంటూరుజిల్లా దళిత, గిరిజన బడ్జెట్‌వాచ్ ప్రారంభ సమావేశంలో మాట్లాడుతున్న దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ జిల్లా కన్వీనర్ మల్లెల చిన్నప్ప

వ్యవసాయ శాఖ, విద్య, ఉపాధి రంగాల్లో నిధులు కేటాయించడం జరుగుతుందని, దళిత గిరిజనుల అభివృద్ధికోసం కేటాయించిన నిధులు సక్రమంగా అమలయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత దళిత గిరిజన సంఘాలపై ఉందని ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ మరియు బ్యాంకుల ద్వారా దళిత గిరిజన కులాలకు రూ. 50,000/- నుంచి రూ. 10 లక్షల వరకు ఋణాలు ఇస్తున్నారని, ఈ సబ్‌ప్లాన్ చట్టంపై పూర్తిస్థాయి అవగాహన కల్పించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు దాటినా ఇప్పటికీ దళిత గిరిజనులకు కేటాయిస్తున్న నిధులపట్ల అవగాహన లేనికారణంగా ఈ కులాలు వెనుకబడి ఉన్నాయని, సబ్‌ప్లాన్ చట్టానికి ఉన్న 10 సంవత్సరాల కాల పరిమితి ఎత్తివేయాలని, ఈ చట్టం అమలులో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రభుత్వం వెల్లడించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.

దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర సమన్వయకర్త వెలిచర్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ప్రతి 3 నెలలకు ఒకసారి కేటాయించిన నిధులను, ఖర్చుపెట్టిన నిధుల సమాచారం తెలుసుకొని ఏ శాఖలోనైతే ఖర్చుకాలేదో దానిని గుర్తించి ఖర్చు అయ్యే విధంగా ఈ బడ్జెట్‌వాచ్ ప్రతినిధులు ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి పనిచేయాలని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో రెల్లి కుల సంక్షేమ సంఘం అశ్వనీ కుమార్, యానాది సంక్షేమ నాయకులు ఈగ రామదాసు, దళిత బహుజన ఫ్రంట్ జిల్లా కార్యదర్శి బి. సునీల్ కుమార్, లంబాడ హక్కుల పోరాట సమితి నాయకుడు భూక్యా వెంకటేశ్వరరావు నాయక్, లీఫ్ సంస్థ డైరక్టర్ శిఖా నరసింహరావు, ల్యాంప్ సంస్థ డైరక్టర్ సాల్మన్ పాల్, డాన్ సంస్థ తరపున రత్నకుమారి, ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ సభ్యులు చిన్నా నాయక్, చంద్రనాయక్, చంద్రశేఖర్, అశ్వనీకుమార్, బి. కోటేశ్వరరావు, ఈగ రామదాస్ మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలను ప్రభుత్వం, సాంఘిక మరియు గిరిజన సంక్షేమ శాఖామాత్యులవారి దృష్టికి తీసుకెళ్ళాలని ఈ సమావేశం నిర్ణయించింది. ■

# సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలి

**4-01-2018 • విజయవాడ**

**ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం కాకుండా, పక్కదారి పట్టకుండా పర్యవేక్షించాలని దళిత, బహుజన రిసోర్స్ సెంటర్ (డిబీఆర్‌సీ) రాష్ట్ర కార్యదర్శి అల్లాడి దేవకుమార్ కోరారు.**

స్థానిక ప్రెస్‌క్లబ్‌లో డిబిఆర్‌సి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌పై రౌండ్‌టేబుల్ సమావేశం గురువారం జరిగింది. ఆయన మాట్లాడుతూ దళిత, గిరిజనుల ప్రాధాన్యతలకు అనుగుణంగా వివిధ శాఖలకు బడ్జెట్ కేటాయింపు జరపాలని, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం కాకుండా, పక్కదారి పట్టకుండా నిరంతరం నాయకులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన లేమి కారణంగా ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్స్, అంబేద్కర్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్స్ వంటి పథకాలకు కేటాయించిన నిధులు ఖర్చు కావడం లేదన్నారు. బడ్జెట్‌పై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కోరారు. సమావేశంలో డిబిఆర్‌సి




విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో యస్‌సీ., యస్టీ సబ్‌ప్లాన్ అమలుపై జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో చర్చిస్తున్న వివిధ సంఘాల ప్రతినిధులు

కన్వీనర్ జామి రమాదేవి, జయరాజ్, పింద్రాల పుల్లయ్య, నందేటి ప్రభాకర్, జాన్‌రాజ్, స్వర్ణకుమారి, శ్రీనివాస్, రాజేష్, మల్లికార్జున్, లాజర్ తదితరులు పాల్గొన్నారు. ■

# ఉపప్రణాళిక నిధుల వినియోగంకోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలి

**4-01-2018 • ఒంగోలు**

ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధుల వినియోగం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయడం ద్వారా ఆశించిన ఫలితాలు సాధించగలమని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ దేవకుమార్ చెప్పారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో బుధవారం జరిగిన దళిత బడ్జెట్ వాచ్ ప్రారంభ సమావేశంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. సార్డ్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఆర్. సునీల్‌కుమార్ మాట్లాడుతూ నిధుల వినియోగంపై సర్వే నిర్వహించడం ద్వారా సమస్యలు తెలుసుకొని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు.

దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు, పీఎంసీ జిల్లా కన్వీనర్ కే మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కమిటీకి గురజాల రాజేశ్వరరావు జిల్లా చైర్మన్‌గా, కన్వీనర్‌గా దార్ల కోటేశ్వరావుల ను ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్ కిషోర్‌కుమార్ తెలుగులో అనువాదం చేసిన ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక చట్టం-2013 పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవయిత్రి స్వరూపరాణిని సత్కరించారు. ■

# సబ్‌ప్లాన్ బడ్జెట్‌పై అవగాహన పెంపొందించుకోవాలి




ప్రకాశంజిల్లా పొదిలిలో యస్‌సీ. యస్టీ సబ్‌ప్లాన్ పై గిరిజన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న దళిత గిరిజన బడ్జెట్ వాచ్ ప్రకాశం జిల్లా చైర్మన్ జి. రాజేశ్వరరావు

**26-2-2018 • పొదిలి**

యస్సీ, యస్టీ సబ్‌ప్లాన్ చట్టంపై దళిత, గిరిజనులు అవగాహన పెంచుకుని మాట్లాడితేనే చట్టాన్ని ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తాయని దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ప్రకాశంజిల్లా చైర్మన్ గురజాల రాజేశ్వరరావు తెలిపారు. ప్రకాశం జిల్లా పొదిలి యంపిడివో కార్యాలయంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో యస్సీ యస్టీ సబ్‌ప్లాన్ చట్టంపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. యస్సీ, యస్టీల సంక్షేమం అభివృద్ధి కొరకు వచ్చిన ఈ చట్టం పూర్తిగా అమలు జరగాలంటే ఉద్యోగులు, విద్యార్థులు, దళిత గిరిజన సంఘాల నాయకులు అందురు బడ్జెట్ కేటాయింపులు, విడుదల, ఖర్చులపై పూర్తిస్థాయి అవగాహనకల్గి వుండాలని ఆయన వివరించారు.

ఈ సమావేశంలో దళిత, గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ వెలిచర్ల దుర్గాప్రసాద్, జిల్లా కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు, యర్రగుంట ఇస్సాకు, మల్లెల చిన్నప్ప, యన్.జి.ఒ. ప్రతినిధి మోహనరావు, రవిచంద్ర, న్యాయవాది దర్శి రామారావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు. ■


జీవించేందుకే మనిషి తినాలి. సమాజ సంక్షేమానికై జీవించాలి. - డా|| బి.ఆర్.అంబేద్కర్

# బడ్జెట్ కేటాయింపులపై అవగాహన పెంపొందించుకోవాలి

**6-03-2018 • కర్నూలు**

దళిత, గిరిజనులకు ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు, ఖర్చు చేస్తున్న నిధులపై కనీస పరిజ్ఞానం అవసరమని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వాడాల త్యాగరాజు తెలిపారు. కర్నూలులోని స్థానిక చేనేత భవన్‌లో ది. 6-3.2018న జరిగిన ఎస్సీ, ఎస్టీ దళిత ఆదివాసీ బడ్జెట్ ప్రారంభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో వున్న 42 శాఖలకు ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ల నుండి కేటాయిస్తున్న నిధుల, ఖర్చుల వివరాల ను ప్రభుత్వ అధికారులు ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనర్ వెలిచర్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ లకు కేటాయిస్తున్న నిధులు ఆయా శాఖల్లోంచి కాకుండా జిల్లా యూనిట్‌గా చేసుకొని నిధులు జిల్లాలకు ఇచ్చిన తర్వాతనే వివిధ శాఖలకు అందజేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ జిల్లా కన్వీనర్ వేల్పుల జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో శైలజ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ & మానిటరింగ్ కమిటి సభ్యులు అన్నమ్మ, సోమ సుందరం, బాల సుందరం తదితరులు పాల్గొన్నారు. ■



కర్నూలులో యస్‌సీ, యస్టీ సబ్‌ప్లాన్ పై జరిగిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎన్జీఒ ప్రతినిధి త్యాగరాజు

## మహిళల ఆర్థికాభివృద్ధికి చేతివృత్తులు దోహదం

**మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరూ చేతివృత్తుల నైపుణ్యాలను పెంచుకోవాలని, నేర్చుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఆళ్ళ సాంబయ్య గారు అన్నారు. డిబిఆర్‌సి ఆధ్వర్యంలో స్థానిక దళితవాడలో ఏర్పాటుచేసిన కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫుడ్ అండ్ న్యూట్రీషియన్ కార్యక్రమ రాష్ట్ర సమన్వయకర్త టి. జగన్నాథరావు మాట్లాడుతూ చేతివృత్తులు నేర్చుకోవడం ద్వారా కుటుంబాలకు ఆసరాగా ఉంటుందని మహిళలకుసూచించారు. కార్యక్రమంలో డీబీఆర్‌సీ జిల్లా సమన్వయకర్త మల్లెల చిన్నప్ప, గ్రామ సమన్వయకర్త కంచర్ల బుల్లిబాబు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ■




సత్తెనపల్లి మండలం నందిగామ దళిత వాడలో ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఆళ్ళ సాంబయ్య గారు

# వేస్ట్ పికర్స్ సంక్షేమానికి కృషి

– కమిషనర్ అనూరాధ

**చెత్త ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న వారి జీవన స్థితిగతులను మెరుగుపరచేందుకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కృషిచేస్తున్నది. గుంటూరు, విజయవాడ, ఏలూరు, కర్నూలు తదితర మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో నివశిస్తున్న వేస్ట్‌పిక్కర్స్‌కు గుర్తింపు, గౌరవాన్ని తీసుకువచ్చే ప్రయత్నంలో భాగంగా అనేక రకాల కార్యక్రమాలను చేపడుతున్నది. దీనిలో భాగంగా గుంటూరు నగరంలో వేస్ట్‌పిక్కర్స్, శానిటరీ వర్కర్స్‌కు, అధికారులకు మధ్య ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు.**

గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్త ఏరుకుని జీవిస్తున్న వేస్ట్ పిక్కర్స్ సంక్షేమానికి కార్పొరేషన్ కృషి చేస్తుందని కమిషనర్ సిహెచ్. అనూరాధ చెప్పారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లోని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ హాలులో గురువారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్స్, శానిటరీ వర్కర్లు, అధికారులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరిగే పనుల్లో వేస్ట్ పిక్కర్స్‌ను భాగస్వాముల ను చేస్తామని తెలిపారు. సమాజంలో వారికి గుర్తింపు, గౌరవం పొందేలా సహకరించడంతో పాటు వారి పిల్లలకు పౌష్టిక ఆహారం అందించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలాజీ నాయక్ మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్స్ సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. మెప్మా రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఆదినారాయణ మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్స్ డ్వాక్రా గ్రూపులుగా ఏర్పాటయితే వారికి రుణాలు ఇస్తామన్నారు.





ఈ సమావేశంలో యస్.సి. కార్పొరేషన్ ఇ.డి. బాలాజి నాయక్, మెప్మా ప్రాజక్టు డైరక్టరు సలీం ఖాన్, అడిషనల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, యం.హెచ్.ఒ. డా॥ శోభారాణి, డీ.బీ.ఆర్.సీ. ఎగ్జిక్యూటివ్ సెక్రటరి అల్లడి దేవకుమార్, గ్రీన్ వర్కర్స్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ■



వేస్ట్ పిక్కర్స్ ప్రభుత్వ అధికారులతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న జిఎమ్‌సి కమిషనర్ శ్రీమతి చల్లా అనూరాధ



వేస్ట్‌పిక్కర్స్ గుర్తింపు కార్డులు పంపిణి చేస్తున్న ఎస్సీ కార్పొరేషన్ ఇ.డి బాలాజీనాయక్ గారు, అడిషనల్ కమీషనర్ రామచంద్రారెడ్డి గారు



వేస్ట్‌పిక్కర్స్‌కు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న డి.బి.ఆర్.సి. ప్రతినిధులు